AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH. TRUST. TREND
WWW.AKSHARATODAYNEWS.COM
14-8-2026 (Friday) MAIN EDITION

## దేశ విభజనతో ఎన్నో జీవితాలు ఛిన్నాభిన్నం : ప్రధాని మోదీ



**అక్షరటుడే, ఢిల్లీ :** దేశ విభజనపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన పార్టిషన్ హారర్స్ రిమంబరెన్స్ డే సందర్భంగా మాట్లాడారు. విభజన సమయంలో బాధపడిన వారికి నివాళులు అర్పించారు. అపారమైన నష్టం ఎదురైనప్పటికీ తమ జీవితాలను పునర్నిర్మించుకున్న ప్రజల ధైర్యాన్ని ఆయన స్మరించుకున్నారు. దేశ విభజన ఎన్నో జీవితాలను ఛిన్నాభిన్నం చేసిన ఘట్టం అని ప్రధాని పేర్కొన్నారు. అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యాయని గుర్తు చేసుకున్నారు.

## ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు




**అక్షరటుడే, న్యూఢిల్లీ :** ఢిల్లీ హైకోర్టు, అంతర్జాతీయ విమానాశ్రయం, జాతీయ రాజధానిలోని అనేక ఇతర ప్రదేశాలకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఒక రోజు ముందు హైకోర్టును పేల్చివేయండి అని బెదిరింపు ఇమెయిల్ వచ్చింది. దీంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వారికి ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కనిపించలేదు.

## కరూర్ బాధితులకు బిగ్ రిలీఫ్..



అక్షరటుడే, తమిళనాడు: కలకలం రేపిన కరూర్ రోడ్డు షో తొక్కిసలాట ఘటనలో తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలన్న నిర్ణయాన్ని మద్రాస్ హైకోర్టు రద్దు చేయగా.. ఆ ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది.

## రాహుల్ గాంధీకి ఊరట



అక్షరటుడే, న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. వీర్ సావర్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఆయనపై నమోదైన క్రిమినల్ పరువునష్టం కేసును, అలాగే లక్నో కోర్టు జారీ చేసిన సమన్లను అత్యున్నత న్యాయస్థానం రద్దు చేసింది.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0కు ఆమోదం

అక్షరటుడే, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరో భారీ సదస్సుకు సిద్ధమవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0' నిర్వహణకు కేబినెట్ అధికారికంగా ఆమోదం తెలిపింది.

## గంజాయి ముఠా కేసులో సంచలన విషయాలు

**అక్షరటుడే, బాలానగర్:** హైదరాబాద్ నగరంలోని బాలానగర్‌లో ఇటీవల ఈగల్ టీమ్ గంజాయి ముఠాను అరెస్ట్ చేసింది. నిందితులు వాట్సాప్ ద్వారా డెడ్‌డ్రాప్ విధానంలో గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. ముగ్గురు అన్నదమ్ములు కలిసి దందా చేస్తున్నారు. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు 203 మంది కస్టమర్లకు డెడ్‌డ్రాప్ ద్వారా గంజాయి సరఫరా చేశారు. ఆ డబ్బుతో బొల్లా కిరణ్ మారుమూల ప్రాంతాల నుంచి అమ్మాయిలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేవాడు. వారిపై లైంగిక దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.



## జోక్యం చేసుకోవడానికి వారెవరు : సీజేఐ

**అక్షరటుడే, న్యూఢిల్లీ :** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని నల్సార్ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రులైన విద్యార్థులను చేర్చుకోవద్దని అన్ని రాష్ట్ర బార్ కౌన్సిళ్లకు ఆదేశాలు జారీ చేసిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు "వెనక్కి తగ్గండి" అని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ మిశ్రా సందేశం పంపారు. బీసీఐ ఉత్తర్వులపై సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా అనవసరం. నేను కూడా ఒకప్పుడు నిరసనల్లో చురుకుగా పాల్గొన్న విద్యార్థిని. ఇది నాకు, విద్యార్థులకు సంబంధించిన అంశం. ఇందులో జోక్యం చేసుకోవడానికి వాళ్లెవరు అని బీసీఐని ఉద్దేశించి సీజేఐ వ్యాఖ్యానించారు.



## సింధూ జలాల వివాదం.. పాక్ ప్రధాని ప్రేలాపనలు

**అక్షరటుడే, నేషనల్ డెస్క్:** సింధూ జలాల ఒప్పందం విషయంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. సింధూ జలాల్లో తమకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును 'రెడ్‌లైన్'గా పరిగణిస్తామని హెచ్చరించారు. తమ నీటి హక్కులను హరించేలా భారత్ ఎలాంటి చర్యలకు పాల్పడినా దీటుగా బదులిస్తామని ప్రగల్భాలు పలికారు. పాకిస్థాన్ శాంతిని కోరుకుంటున్నప్పటికీ, దాన్ని బలహీనతగా భావించకూడదని పేర్కొన్నారు. భారత్‌తో జరిగిన ఘర్షణల్లో తామే విజయం సాధించామంటూ ప్రగల్భాలు పలికారు.



# గోదావరి పుష్కరాలకు పక్కాగా ఏర్పాట్లు

- ఘనంగా నిర్వహించాలని మంత్రుల ఆదేశం
- ఏర్పాట్లపై కేబినెట్ సబ్ కమిటీ సమీక్ష

**గోదావరి పుష్కరాల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. వీటి నిర్వహణపై కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ మంత్రి డి. శ్రీధర్‌బాబు అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. గోదావరి తీరం వెంబడి ఘాట్ల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, రవాణా, భద్రత, వైద్య సదుపాయాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని మంత్రులు సూచించారు.**

**- అక్షరటుడే, హైదరాబాద్ ప్రతినిధి**

గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, భక్తులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, వివిధ శాఖల సమన్వయం తదితర అంశాలపై సమావేశంలో కేబినెట్ సబ్ కమిటి ఛైర్మన్ శ్రీధర్ బాబు నేతృత్వంలోని మంత్రుల బృందం చర్చించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, రవాణా, విద్యుత్, వైద్య, భద్రత తదితర సదుపాయాల కల్పనపై మంత్రులు ప్రత్యేకంగా శాఖల వారీగా చర్చించారు. పుష్కరాల ప్రారంభానికి ముందే అన్ని పనులను నాణ్యతతో, సమన్వయంతో పూర్తి చేసి భక్తులకు ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### 67 కేంద్రాల అభివృద్ధి

గోదావరి నదీ తీరాన వున్న నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పుష్కర ఘాట్లుగా తీర్చిదిద్దనున్న మొత్తం 67 కేంద్రాలను 3 అంచెల్లో అభివృద్ధి చేయనున్నట్లు కమిటి కన్వీనర్, దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ మంత్రుల బృందానికి వివరించారు. గోదావరి పుష్కరాల సమగ్ర ఏర్పాట్ల కోసం రూ. 1000 కోట్లతో వివిధ శాఖల పరిధిలో పనులు జరుగుతున్నట్లు వివరించారు.

### ఎప్పటికప్పుడు సమీక్షించాలి

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గోదావరి పుష్కరాల పనుల పురోగతిని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. వీలుకాని పక్షంలో వర్చువల్ మీటింగ్ ల ద్వారా పనులను సమీక్షించాలని సూచించారు. గోదావరి పుష్కరాల నిమిత్తం స్పెషల్ ఫండ్స్ కావాలని పలువురు ప్రజాప్రతినిధుల నుంచి వినతుల వస్తున్నందున ఈ విషయమై ముఖ్యమంత్రితో చర్చిస్తామని అన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. గోదావరి పుష్కరాలకు ఎంచుకున్న ప్రాంతాల్లో ఆయా క్షేత్రాల మహాత్మ్యాన్ని, చారిత్రక-ఆధ్యాత్మిక విశిష్టతను తెలియజేసేలా స్వాగత ద్వారాలు, ప్రత్యేక అలంకరణలు ఏర్పాటు చేయాలని సూచించారు. నదీ తీరంలోని భద్రాచలం, ధర్మపురి వంటి ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రాల్లో పుష్కర ఏర్పాట్లను సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్కనారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక బస్ షెల్టర్లు, ప్రయాణికుల వెయింటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు.

## రాహుల్ గాంధీపై బీజేపీ విమర్శలు



**అక్షరటుడే, నేషనల్ డెస్క్ :** కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేతపై బీజేపీ విమర్శలు చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశాంగ విధానాన్ని ఎగతాళి చేసినందుకు తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఆయన సంస్కారహీనమైన, అసభ్యకరమైన భాషను ఉపయోగించారని, ప్రతిపక్ష నాయకుడి పదవి గౌరవాన్ని తగ్గించారని ఆరోపించింది. కాంగ్రెస్ జాతీయ సదస్సులో గురువారం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ విదేశాంగ విధానం కేవలం నాయకులను కౌగిలించుకోవడమేనని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. రాహుల్ గాంధీ ఇంకా పరిణతి చెందాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. ప్రధానమంత్రిపై దాడి చేయడం ద్వారా భారతదేశ ప్రజలను అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కొత్తగా ఏడు అమృత్ భారత్ రైళ్లు



**అక్షరటుడే, నేషనల్ డెస్క్:** రైల్వే శాఖ ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. దేశ వ్యాప్తంగా ఏడు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపాలని నిర్ణయించింది. తక్కువ ధరలో ప్రీమియం రైలు సేవలను అందించేందుకు ప్రభుత్వం అమృత్ భారత్ రైళ్లను తీసుకొచ్చింది. ఇప్పటికే పలు మార్గాల్లో ఇవి నడుస్తున్నాయి. ఈ రైళ్లకు మంచి స్పందన వస్తుండటంతో తాజాగా రైల్వే శాఖ మరో ఏడు రైళ్లను నడపాలని నిర్ణయించింది. ధన్‌బాద్‌కోయంబత్తూర్, గోరఖ్‌పూర్‌బాంద్రా, గోరఖ్‌పూర్‌ఢిల్లీ, సుబేదర్‌గంజ్‌లోకమాన్య తిలక్, ప్రయాగ్‌రాజ్‌ఉద్నా, ప్రయాగ్‌రాజ్‌లోకమాన్య తిలక్, చర్లపల్లిగోరఖ్‌పూర్ మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపనుంది. చర్లపల్లి-గోరఖ్‌పూర్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ (22075/22076) రైలు తెలంగాణ- ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతుంది.

## తెలంగాణ కేబినెట్ భేటీ

**అక్షరటుడే, హైదరాబాద్ సిటీ:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. ఈ కీలక భేటీకి మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు. అయితే, స్వల్ప అస్వస్థత కారణంగా మంత్రి దామోదర రాజనర్సింహ, నగరంలో అందుబాటులో లేకపోవడం వల్ల మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 22ఏ నిషేధిత భూముల సమస్యపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మెట్రో రైల్ రెండో దశ విస్తరణ ప్రతిపాదనలపై చర్చించనున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాలు, మందుల కల్తీని అరికట్టేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది.




## కాళేశ్వరం చరిత్రను మార్చలేరు.. హరీశ్ రావు



**అక్షరటుడే, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు , తెలంగాణ సాగునీటి రంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అర్ధసత్యాలు, అబద్ధాలు, కట్టుకథలతో కాళేశ్వరం ప్రాజెక్టు చరిత్రను గానీ, దాని ప్రాధాన్యతను గానీ ఎవరూ మార్చలేరని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకుండానే రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పంటలు పండాయని సీఎం రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోతే మరి గోదావరి జలాలను ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా ఎత్తిపోసేలా అధికారులను ఎందుకు ఆదేశిస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన తెలంగాణ వ్యతిరేక అంశాలను గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఎజెండా నుంచి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆ అంశాలను తొలగించకుండా ఈనెల 18న జరిగే జీఆర్ఎంబీ సమావేశానికి హాజరైతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. వేలాది మంది రైతులతో కలిసి జీఆర్ఎంబీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## నాగర్జున సాగర్‌కు కొనసాగుతున్న వరద

**అక్షరటుడే, నల్గొండ :** నాగర్జున సాగర్ జలాశయానికి వరద కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో జలాశయం నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఎగువన కర్ణాటకతో పాటు స్థానికంగా కృష్ణా పరివాహక ప్రాంతంలో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. దీంతో శ్రీశైలం జలాశయానికి వరద తగ్గింది. ప్రస్తుతం జలాశయంలోకి 20,269 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ఏపీ విద్యుత్ కేంద్రం ద్వారా 7,902 క్యూసెక్కులు, తెలంగాణ విద్యుత్ కేంద్రం ద్వారా 39,631 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. మొత్తం 63,461 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదు అవుతోంది. ఇన్‌ఫ్లో కంటే అవుట్ ఫ్లో ఎక్కువగా ఉండటంతో ప్రాజెక్ట్ నీటిమట్టం తగ్గుతోంది.



శ్రీశైలం నుంచి జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా నీటి విడుదల కొనసాగుతుండటంతో నాగర్జున సాగర్‌లోకి ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. దీంతో జలాశయం నీటి మట్టం పెరుగుతోంది.